

పీటీజెడ్ కెమెరాలతో నిఘా

అభ్యర్థుల ఎన్నికల ప్రచారంపై అధికార యంత్రాంగం నిఘా పెరుగుతోంది.

వివరాలు 10లో ▸

దుబ్బాక గడ్డ.. సంచనాలకు అడ్డా



రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచింది దుబ్బాక. విప్లవోద్యమాలకు .. తెలంగాణ ఉద్యమానికి కీలకభూమిక పోషించింది..

వివరాలు 10లో ▸



బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.

వివరాలు 10లో ▸

న్యూస్‌రీల్

జీవాలకు టీకాలు వేయించాలి

హత్నూర (సంగారెడ్డి): పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు సంధ్యారాణి, హేమలత తెలిపారు. బుధవారం మండలంలోని చింతల్ చెరువులో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఎదకు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టల నివారణ మందులు వేశామన్నారు. అనంతరం సాధారణ చికిత్స అందించినట్లు తెలిపారు. పాడి రైతులు తమ పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాల మిత్రుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. జీవాలు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ సీ అర్జునయ్య, జేవీవో గణేశ్‌రావు, గోపాలమిత్రులు జీ నగేశ్, బీ సుధాకర్, జే నరేశ్ కుమార్, ఓఎస్ కృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.

పరిశోధక విద్యార్థి మాధవికి పీహెచ్‌డీ..



పటాన్‌చెరు టౌన్: గీతం వర్సిటీ ఫార్మసీ విభాగ పరిశోధక విద్యార్థిని మాధవిని పీహెచ్‌డీ వరించింది. యాంటీ ఆర్థరైటిక్ ఏజెంట్లతో కూడిన నానోస్పాంజెస్ ఆధారిత ఓరల్ ఫార్ములేషన్ సూత్రీకరణ, మూల్యాంకనంపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు. ఇందుకు గాను పీహెచ్‌డీ పట్టా వరించింది. హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ అభినందించారు.

పటాన్‌చెరు అభ్యర్థి మహిపాల్‌రెడ్డి వాహనం తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ పటాన్‌చెరు అభ్యర్థి మహిపాల్ రెడ్డి వాహనాన్ని ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. బుధవారం మధ్యాహ్నం పాత టోల్ గేట్ వద్ద వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మహిపాల్‌రెడ్డి వారికి సహకరించి తనిఖీ పూర్తయ్యేవరకు వేచిఉన్నారు. పూర్తయిన తర్వాత బయలుదేరి వెళ్లారు.

19న సింబల్ లోడింగ్

నారాయణఖేడ్: పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని రిటర్నింగ్ అధికారి (ఈఆర్ఓ) వెంకటేశ్ తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఖేడ్ పరిశీలకులు దీపక్ సింగ్లా సమక్షంలో ఈనెల 18న ఈవీఎంల ర్యాండమైజేషన్ చేయడంతోపాటు పోలింగ్ కేంద్రాలకు వాటిని కేటాయిస్తామన్నారు. 19, 20వ తేదీల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో కమిషనింగ్, ఈవీఎంలలో సింబల్ లోడింగ్ నిర్వహిస్తామని తెలిపారు. 21, 22, 23వ తేదీల్లో ఖేడ్‌కు కేటాయించిన పోలింగ్ అధికారులు (పీవో), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీవో) అయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాలిటెక్నిక్ కళాశాలలో రెండో విడత శిక్షణ ఉంటుందన్నారు. అక్కడే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి బ్యాలెట్ ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ వేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కోసం 17 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి 24న ఇంటికెళ్లి ఓటింగ్ వేయిస్తామని అన్నారు. అత్యావసర విభాగాల ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు 1,275 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి 27, 28, 29వ తేదీల్లో ఈఆర్వో కార్యాలయంలో పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవోసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేసి బ్యాలెట్ ఇచ్చి ఓటింగ్ వేసుకునే సదుపాయం కల్పించామని చెప్పారు.

ముగ్గురు కళాకారుల సస్పెన్షన్

సంగారెడ్డి టౌన్ : ముగ్గురు టీఎస్ఎస్(తెలంగాణ సాంస్కృతిక సారథి) కళాకారులపై సస్పెన్షన్ వేటు పడింది. బుధవారం ఆమేరకు జిల్లా ఎన్నికల అధికారి శరత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్. స్వప్న, యు. భవాని, ఎస్. మల్లేష్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొన్నారు. రాజకీయ ప్రచార కార్యక్రమాలు, ఊరేగింపులు, వేదికల్లో పాల్గొనకూడదని, ఏ రాజకీయ పార్టీకి ప్రచారం చేయరాదని తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యదర్శి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయినా ముగ్గురు.. రాజకీయ పార్టీల తరఫున ప్రచారం చేస్తూ పాటలు పాడినట్లు రుజువైందని దీంతో విధుల నుంచి సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు.

బరిలో 102 మంది

ఐదు నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే

- చివరిరోజు 23 మంది ఉపసంహరణ
- ముగిసిన నామినేషన్ల గడువు



మాట్లాడుతున్న ఈఆర్వో వెంకటేశ్

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి : ఎన్నికల్లో బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలింది. నామినేషన్ల ఉప సంహరణకు గడువు బుధవారం మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను చేపట్టిన ఎన్నికల అధికారులు 125కు ఆమోదించారు. ఇందులో 23 మంది ఉపసంహరణ చేసుకోగా 102 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు.

అత్యధికంగా సంగారెడ్డిలో..

సంగారెడ్డిలో అత్యధికంగా 28 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక్కడ మొత్తం 30 నామినేషన్లకు గాను కేవలం ఇద్దరు మాత్రమే ఉపసంహరించుకున్నారు. దీంతో 28 మంది పోటీలో ఉన్నారు. అతి తక్కువగా పటాన్‌చెరులో కేవలం 16 మంది మాత్రమే పోటీలో ఉన్నారు. ఇక్కడ 25 నామినేషన్లు ఆమోదం పొందాయి. తొమ్మిది మంది ఉపసంహరణ చేసుకున్నారు. దీంతో 16 మంది పోటీలో ఉన్నారు. నారాయణఖేడ్, అందోల్‌లో 18 మంది అభ్యర్థుల చొప్పున, జహీరాబాద్‌లో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

నియోజకవర్గం	ఆమోదం	ఉపసంహరణ	బరిలో
నారాయణఖేడ్	20	2	18
అందోల్	22	4	18
జహీరాబాద్	28	6	22
సంగారెడ్డి	30	2	28
పటాన్‌చెరు	25	9	16
మొత్తం	125	23	102

జహీరాబాద్‌లో..

కె.మాణిక్‌రావు (బీఆర్ఎస్), ఎ.చంద్రశేఖర్ (కాంగ్రెస్), రాంచందర్ రాజనర్సింహ (బీజేపీ), జంగం గోపీ (బీఎస్పీ).

స్వతంత్ర అభ్యర్థులు: మహేందర్, సిద్దార్థ నర్సింహులు, రూబెన్, చంద్రకాంత్, రోమాల బాబు దుర్గయ్య, దుర్గేశ్, కిషన్, రమేశ్, ప్రవీణ్‌కుమార్, రాములు, ఆశప్ప, శివశంకర్, రమేశ్, ఉల్లాస్, గుండమ్మ, హేమానంద్, శ్రీనివాస్.



కె.మాణిక్‌రావు, బీఆర్ఎస్



చంద్రశేఖర్, కాంగ్రెస్



రాంచందర్, బీజేపీ



జంగం గోపి, బీఎస్పీ

అందోల్‌లో..

1. చంటి క్రాంతి కిరణ్ (బీఆర్ఎస్), 2. దామోదర రాజనర్సింహ (కాంగ్రెస్), 3. బాబుమోహన్ (బీజేపీ), 4.ముప్పారం ప్రకాశం (బీఎస్పీ), 5. దేవదాస్ ఎర్రారం (భారత చైతన్య యువజన పార్టీ), 6. పవన్ కాసాల (ఇండియా ప్రజాబంధు పార్టీ), 7. గుమ్మడి లక్ష్మణ్ (బహుజన ముక్తి పార్టీ), 8. బేగరి అశోక్ (యుగ తులసీ పార్టీ).

స్వతంత్ర అభ్యర్థులు

9. ఎన్. క్రాంతి కుమార్, 10. పి. క్రాంతి కుమార్, 11. కృష్ణ, 12. గిర్కబావి సురేఖ 13. నడిమింటి కృష్ణ, 14. పొట్టిగళ్ల మోహన్, 15. బేగరి ఆమోస్, 16. బేగరి రమేశ్, 17. వి. దావీదు, 18. వి. శివ కుమార్.

సంగారెడ్డిలో..

చింతా ప్రభాకర్ (బీఆర్ఎస్), జగ్గారెడ్డి (కాంగ్రెస్), పులిమామిడి రాజు (బీజేపీ), చంద్రమోహన్ (తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా), దొడ్ల వెంకటేశం (తెలంగాణ ప్రజాశక్తి పార్టీ), తోట నర్సిహులు (ఇండియా ప్రజాబంధు పార్టీ), రామచంద్రయ్య (ఆలిండియా మహిళా ఎంపవర్‌మెంట్ పార్టీ), మేత్రి మనోహర్ (బహుజన రిపబ్లికన్ సోషలిస్ట్ పార్టీ), మహమ్మద్ జావీద్ (దేశ్ జనహిత్ పార్టీ), రేగోటి శరత్ కుమార్ (విద్యార్థుల రాజకీయ పార్టీ), పల్పనూరి శేఖర్ (బహుజన్ ముక్తి పార్టీ), సత్యనారాయణ గౌడ్ (భారత చైతన్య యువజన పార్టీ).



సంజీవరెడ్డి (కాంగ్రెస్)



సంగప్ప (బీజేపీ)



భూపాల్‌రెడ్డి (బీఆర్ఎస్)



అల్లావుద్దీన్ (బీఎస్పీ)

నారాయణఖేడ్‌లో

జన్‌వాడే సంగప్ప (బీజేపీ), పట్లోళ్ల సంజీవరెడ్డి (కాంగ్రెస్), భూపాల్‌రెడ్డి (బీఆర్ఎస్), మహ్మద్ అల్లావుద్దీన్ (అభ్యర్థి), ప్రకాశ్ రాథోడ్ (బీఎంపీ), అలిగే జీవన్‌కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ) , చౌహాన్ అంకుశ్ (జాతీయ జనసేన పార్టీ), బూత్‌పల్లి నర్సింహులు (బహుజన రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ), రమేశ్ (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ), తట్టి గోపాల్‌రెడ్డి (యుగ తులసి పార్టీ).

స్వతంత్ర అభ్యర్థులు

సతీశ్, అంజాగౌడ్, నాగేశ్వర్, నీలకంటి అశోక్ కుమార్, పిట్లం సర్సారెడ్డి, పుటాల విఠల్, రుక్మిణిరెడ్డి, వెంకటేశం ముదిరాజ్.



మహిపాల్ రెడ్డి (బీఆర్ఎస్)



శ్రీనివాస్ గౌడ్(కాంగ్రెస్)



సందీశ్వర్ గౌడ్ (బీజేపీ)



నీలం మధు (బీఎస్పీ)

పటాన్‌చెరులో..

1.కాట శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్), 2. గూడెం మహిపాల్ రెడ్డి (బీఆర్ఎస్) 3. జే. మల్లికార్జున్ రావు (సీపీఎం), 4.టి.నందీశ్వర్ గౌడ్ (బీజేపీ), 5. నీలం మధు ముదిరాజ్ (బీఎస్పీ), 6.రాములు రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ 7. కర్రదానయ్య,మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, 8. దేవయ్య, సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా 9. పద్మారావు ఇంద్ర ప్రజా బంధు పార్టీ 10. బండారు గోవర్దన సూర్య నారాయణ, భారత చైతన్య యువజన పార్టీ 11. లక్ష్మణ్, అన్న ధర్మ సమాజ పార్టీ 12. కాత్యాయని కుంభ (స్వతంత్ర) 13. ఖదీర్ మోహినుద్దీన్ (స్వతంత్ర), 14. గణపురం వేణుగోపాల్ (స్వతంత్ర), 15. మాధవి లత (స్వతంత్ర) 16. మన్నె రాములు (స్వతంత్ర).

స్వతంత్ర అభ్యర్థులు..

కిరణ్ రాథోడ్, ప్రతాప్, పృథ్వీరాజ్, సంతోశ్ రెడ్డి, నర్సిహులు, బాపురెడ్డి, కృష్ణ, గోపాల్, మహమ్మద్ సాహెబ్ జానీ, రమేశ్ యాదవ్, వెంకట్, ఆంజనేయులు, సత్యనారాయణ, హరికాంత్ రెడ్డి.

ప్రగతికే పట్టం కట్టండి

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

- పద్మను గెలిపిస్తే మరింత అభివృద్ధి అని స్పష్టీకరణ



సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన పద్మాదేవేందర్‌రెడ్డి, హాజరైన ప్రజలు

మెదక్/హవేళిఘణాపూర్: మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఈ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మెదక్‌కు రింగురోడ్డు, ఇంజనీరింగ్ కాలేజీలు వస్తాయని ప్రజా ఆశీర్వాద ఎన్నికల సభలో సీఎం కేసీఆర్ చెప్పారు. బుధవారం మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దని, ఎవరెవరో వచ్చి ఓట్లు అడుగుతారని, వాళ్లను నమ్మి ఓట్లు వేస్తే ఈ ప్రాంతం వెనుకబడి పోతుందన్నారు. పద్మాదేవేందర్‌రెడ్డి చొరవతోనే ఇటీవల రామాయంపేట డివిజన్ ఏర్పాటు, డిగ్రీ కళాశాలను మంత్రి హరీశ్ రావు ప్రారంభించారని గుర్తు చేశారు. 70 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ చేసిందేమీ లేదని, ఎలాంటి వారు గెలిస్తే మన తలరాత మారుతుందో ఆలోచించాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమని ఆరోపించారు. బీఆర్ఎస్ తోనే సాగు, తాగునీరు, 24 గంటల కరెంటు సాధ్యమన్నారు. అలాగే చేనేత కార్మికులు, రైతుల ఆత్మహత్యలను నివారించామని చెప్పారు. పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. మెదక్‌లో నీటి పన్నును రద్దు చేసింది బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనేనని గుర్తు చేశారు. రైతుబంధు, బీమాను కాంగ్రెస్ వారు దుబారా అంటూ పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని, రైతుబంధు ఉండాలా? వద్దా ? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఉండాలంటూ వారంతా కేరింతలు కొట్టడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పద్మను గెలిపిస్తే రైతుబంధు ఏడాదికి ఎకరాకు రూ.16 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తెల్లరేషన్ కార్డుకు సన్నబియ్యం పంచుతామని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డితో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌కు పోలికనా అంటూ సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడంతోనే మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటైందన్నారు. అలాగే మెదక్‌కు రైలుకూత, ఘణపురం ఆనకట్ట పెంపు, సింగూరు జలాలు సకాలంలో విడుదల, మంజీరా, హల్దీ ప్రాజెక్టులపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు జరిగాయన్నారు.

గ్యాస్ రీఫిల్లింగ్ స్థావరాలపై దాడులు



స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండర్లను చూపుతున్న సీసీఎస్ పోలీసులు

465 సిలిండర్లు సీజ్

సదాశివపేట(సంగారెడ్డి): అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ స్థావరాలపై బుధవారం సీసీఎస్ పోలీసులు దాడులు చేశారు. 465 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. సదాశివపేట పట్టణంలో సైకిల్ రిపేరు షాపుపై, మండలపరిధిలోని ఆరూర్ గ్రామ శివారులో ఉన్న వాటర్ ప్లాంట్‌పై దాడులు చేసి రీఫిల్లింగ్ చేస్తున్న యజమాని తులసీ రాజేందర్, ఉదయ్‌రాజ్‌పాల్, మన్నె సతీశ్, సైకిల్‌షాపు నిర్వాహకుడు అబ్దుల్ సలీంను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 314 ఫుల్ సిలిండర్లు, 60 ఖాళీవి, గోగ్యాస్ చిన్నవి 63, హెచ్‌పీ గ్యాస్ ఫుల్ 7, హెచ్‌పీ గ్యాస్ ఖాళీ సిలిండర్లు 19, చిన్నవి 2, రీఫిల్లింగ్ మోటార్లు 2, రీఫిల్లింగ్ పైపులు 4, వేయింగ్ మిషన్లు 4.. స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.

సరిహద్దు గ్రామాలపై నజర్



పట్టణాల్లో, గ్రామాల్లో అధిక పోలింగ్ లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. గతంతో కంటే ఈసారి అవగాహన, చైతన్య కార్యక్రమాలు మరింత ఉధృతం చేశారు. సరిహద్దు గ్రామాలు, ఓటింగ్ శాతం ఎక్కడైతే తక్కువగా నమోదైందో ఆ పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తున్నారు. ఇక్కడి ప్రజలను ఓటుహక్కుపై చైతన్యవంతులను చేస్తున్నారు.

అధిక ఓటింగే లక్ష్యం

- పట్టణాలు, గ్రామాల్లోనూ చైతన్య కార్యక్రమాలు

నారాయణఖేడ్: జిల్లాలోని పట్టణాల్లో, మారుమూల గ్రామాల్లో మెరుగైన పోలింగ్ శాతం నమోదే లక్ష్యంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేక చర్యలు చేపట్టారు. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలు కర్ణాటక సరిహద్దులో ఉన్నాయి. ఇక్కడున్న గ్రామాల్లో ఓటింగ్ శాతం పెంచాలని గతనెల 18న ఖేడ్ మండలంలోని కిషన్ నాయక్ తండాలో ఉన్న 164వ పోలింగ్ కేంద్రంలో గిరిజనులతో శరత్, ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి చునావ్(ఎన్నికల) పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో తండా వాసులతో సమావేశమై ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఓటరూ నిష్పక్షపాతంగా ఓటుహక్కును వినియోగించు కోవాలని అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచారు. పార్టీలెలా ప్రలోభ పెడతాయో అనే విషయాలపై జూ.కళాశాల విద్యార్థులతో అవగాహన కూడా కల్పించారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం తెలిసిందే.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
నారాయణఖేడ్	1,16,581	1,14,599	8	2,31,188
అందోల్	1,22,699	1,26,543	6	2,49,248
జహీరాబాద్	1,36,523	1,34,259	3	2,70,785
సంగారెడ్డి	1,21,636	1,23,582	35	2,45,253
పటాన్‌చెరు	2,05,045	1,92,116	76	3,97,237



పట్టణ కూడలిలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, కళాకారులు

చైతన్య కార్యక్రమాలు

జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో ఓటు వినియోగంపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు ఈనెల 8న ప్రారంభం కాగా 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఓటు ఎలా వేయాలి. బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్ పనితీరు గురించి వివరిస్తున్నారు. ఓటు ఆవశ్యకతను వివరిస్తూ కళాజాత ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నారు. కళాకారుల బృందాలు గ్రామాల్లో కూడళ్లు, సంతలు, మార్కెట్లు, జనసమూహం ఉన్న ప్రాంతాల్లో పాటలు పాడుతూ చైతన్య పరుస్తున్నారు. స్వీప్ ఆధ్వర్యంలో ర్యాలీలు, పోటీలు నిర్వహిస్తున్నారు. యువతను ఆకట్టుకునేందుకు ఓటరు సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేశారు. కళాశాలల్లో ఇదివరకే నమూనా పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయనే వివరాలు తెలుసుకునేందుకు సక్షమ్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చారు. దీంతో 18 ఏళ్లు నిండిన యువతతోపాటు జాబితాలో పలు కారణాల వల్ల పేరులేని వారంతా స్పందించారు. రెండు దఫాలుగా ఓటు నమోదుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటు హక్కు సాధించుకున్నారు. ఇదే స్ఫూర్తితో నవంబర్ 30న జరిగే పోలింగ్ కేంద్రాలకు తరలి రావాలని అధికారులు పిలుపునిస్తున్నారు. 2018 ఎన్నికల్లో జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో 75.60 శాతం, జహీరాబాద్‌లో 80.91, సంగారెడ్డిలో 82.25, నారాయణఖేడ్‌లో 83.89, అందోల్‌లో 89.08శాతం ఓటింగ్ నమోదైంది. కాగా ఈ ఎన్నికల్లో మరింత మెరుగైన పోలింగ్ శాతం నమోదు చేయించాలన్న సంకల్పంతో అధికారులు చైతన్య పరిచే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కాగా జిల్లాలో తుది జాబితా ప్రకారం నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు..

టికెట్ నిరాకరించారు

- గాలి అనిల్‌కుమార్ ధ్వజం
- పీసీసీ ఉపాధ్యక్షుడి పదవికి రాజీనామా
- బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం

పటాన్‌చెరు: కాంగ్రెస్ కోసం కష్టపడ్డ నాకే టికెట్ ఇవ్వలేదని గాలి అనిల్‌కుమార్ విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రామచంద్రాపురం పరిధిలోని అశోక్ నగర్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పీసీసీ ఉపాధ్యక్షుడి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీని బలోపేతం కోసం కృషి చేశానన్నారు. అలాంటి తనకే టికెట్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ అభ్యర్థి టికెట్ ప్రకటన తర్వాత కూడా పార్టీ నుంచి కనీసం పలకరింపు లేదన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు విరాళాలు అందించిన విషయంలో ఈడీ కేసులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. పెద్ద ఎత్తున పోరాటాలు చేసినా కనీస గౌరవం, పలకరింపు లేకపోవడం బాధగా ఉందన్నారు. అందుకే గౌరవం లేని పార్టీలో కొనసాగడం ఇష్టం లేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, నర్సాపూర్ టికెట్‌ను ఆయన ఆశించగా అధిష్టానం.. ఆవుల రాజిరెడ్డికి టికెట్ కేటాయించింది. దీంతో అసంతృప్తికి లోనైన అనిల్ స్థానిక నేతలతో కలిసి పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అధిష్టానం బుజ్జగించగా కలిసి పనిచేస్తామని ప్రకటించి అంతలోనే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారని సమాచారం.



మాట్లాడుతున్న గాలి అనిల్ కుమార్


మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి పద్మ


సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతున్న హరీశ్‌రావు


కేసీఆర్, హరీశ్‌రావు, పద్మ కటౌట్‌లతో కార్యకర్త


యువకుల ఉత్సాహం


ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్న సీఎం కేసీఆర్


ఫోన్‌లో ఫొటో తీస్తున్న వృద్ధుడు


సభకు హాజరైన మహిళా కార్యకర్తలు


కేసీఆర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

కేసీఆర్ సభ ఇలా..

మెదక్ కలెక్టరేట్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మెదక్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. ఇందుకు సంబంధించిన సైడ్ లైట్స్..

- సాయంత్రం 4.41 గంటలకు సీఎం కేసీఆర్ హెలీప్యాడ్ ల్యాండ్ అయ్యింది.
- 4.50 గంటలకు సీఎం క్యారీవ్యాన్ ద్వారా సభ స్టేజీపైకి చేరుకున్నారు.
- 4.56 గంటలకు ప్రసంగం ప్రారంభించి 5.13 గంటల వరకు మాట్లాడారు.
- సాయంత్రం 5.35 గంటలకు హెలీప్యాడ్ ద్వారా మెదక్ నుంచి కేసీఆర్ బయల్దేరి వెళ్లిపోయారు.
- సీఎం మాట్లాడుతున్న సమయంలో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.
- మైక్ స్టాండ్‌లు, లైట్ స్టాండ్‌లు, రోడ్ డివైడర్, భవనాలపై నిలబడి ప్రజలు ఆసక్తిగా విన్నారు.
- ధ్యాన్‌చంద్ చౌరస్తా వద్ద వాహనాల రాకపోకలను నిలిపివేశారు.
- మిలట్రీ పోలీస్, పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లతో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.
- సభకు తరలివచ్చిన వాహనాలకు సీఎస్‌ఐ చర్చి ముందు, వెనుక ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

బంగారు తెలంగాణకు కేసీఆర్ కృషి

కొండపాక(గజ్వేల్): బంగారు తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం గ్రామాధ్యక్షులు మల్లం ఐలయ్యతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరోసారి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు పిస్క అమర్, భూములుగౌడ్, అజీమొద్దీన్, సంతోష్, కొంతం రాజు, తూం మహేందర్, సంపత్, నర్సింలుగౌడ్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం మేరకు పని

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): ప్రజాభిప్రాయం మేరకు పని చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ పేర్కొన్నారు. మండల పరిధిలోని బందారం గ్రామంలో బుధవారం ఎంపీపీ ర్యాగల్ల సుగుణతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా గ్రామాల్లోని చెరువులకు కాల్వ ద్వారా గోదావరి నదీ జలాలు తీసుకొచ్చే బాధ్యతను సీఎం కేసీఆర్ తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నూనె కుమార్, ర్యాగల్ల దుర్గయ్య, కొలుపుల గంగాధర్, అనంతుల నరేందర్, మంచాల శ్రీనివాస్, నర్ర జైపాల్‌రెడ్డి, నీల వెంకటేశం, గంగుల బాలరాజు, గొట్టె ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సోనమ్ టెన్నింగ్ భూటియా

దౌల్తాబాద్(దుబ్బాక): ప్రశాంత వాతావరణంలో జరిగే ఎన్నికలకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్ట పరమైనా చర్యలు తప్పవని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలు నమ్మొద్దని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్నింగ్ భూటియా హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని సూరంపల్లిలో సమస్యాత్మక ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వచ్చిపోయే ప్రతీ వాహనాన్ని తప్పకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. రాత్రి సమయాల్లో తనిఖీలు చేసేటప్పుడు టార్చ్‌లైట్‌ను తప్పకుండా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రమేశ్, సీఐ కమాలాకర్, ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డ.. సంచలనాలకు అడ్డా



- సీఎం కేసీఆర్ పుట్టిపెరిగింది ఇక్కడే
- నక్సలైట్, జర్నలిస్టు నుంచి 4 సార్లు ఎమ్మెల్యేగా రామలింగారెడ్డి
- 2020 ఉపఎన్నికల్లో రఘునందన్‌రావు గెలుపు
- ఈ గెలుపుతోనే రాష్ట్రంలో బీజేపీకి ఊపు
- తాజాగా కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి

దుబ్బాకటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచింది దుబ్బాక. విప్లవోద్యమాలకు .. తెలంగాణ ఉద్యమానికి కీలకభూమిక పోషించింది.. ఒకే నియోజకవర్గం నుంచి 4 నక్సలైట్ దళాలు (దుబ్బాక, ఇందుప్రియాల్, గిరాయిపల్లి పీపుల్స్‌వార్ దళాలు, జనశక్తి కూడవెల్లి దళం) కార్యకలాపాలు సాగించి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. అలాగే, సీఎం కేసీఆర్‌కు విద్యాబుద్ధులు నేర్పిన గడ్డ, తెలంగాణ ఉద్యమంలోనూ వందలాది కేసులతో జైలు జీవితాలు అనుభవించిన వారితోపాటు పదుల సంఖ్యలో అమరులైన పోరాటాల గడ్డగా దుబ్బాకను చెప్పవచ్చు. నియోజకవర్గంలోని తొగుట మండలంలో నిర్మించిన కొమరవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్‌తో పదికిపైగా నివాస గ్రామాల ప్రజలు తరతరాల నుంచి ఉన్న ఊళ్లు, పుట్టిపెరిగిన ఇళ్లు, భూములను వదిలి చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారు.

సీఎం కేసీఆర్ విద్యాబుద్ధులు ఇక్కడే..

సీఎం కేసీఆర్ ఓనమాలు నేర్చింది దుబ్బాకలోనే. దుబ్బాకకు కేవలం 6 కిలోమీటర్ల దూర ంలో ఉన్న (ప్రస్తుతం సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న చింతమడక) నుంచి తన సోదరితో కాలినడకన నడుచుకుంటూ వచ్చి చదువుకున్నారు. దుబ్బాకలోనే 3 నుంచి 10 వ తరగతి చదువుకున్నారు. దుబ్బాకలో కేసీఆర్‌కు చదువుచెప్పిన గురువులతోపాటు తనతోపాటు చదువుకున్న మిత్రులను ఇప్పటికీ పేరుపెట్టి పిలుస్తుంటారు. తాను చదువుకున్న పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో రూ.12 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరి చేయించి అధునాతన హంగులతో కొత్త భవనం నిర్మించారు.

ఉపఎన్నికల్లో రఘునందన్‌రావు గెలుపు..

అనారోగ్యంతో ఎమ్మెల్యే రామలింగారెడ్డి మరణంతో 2020లో దుబ్బాకలో ఉపఎన్నికలు జరిగాయి. ఇందులో బీజేపీ నుంచి మాధవనేని రఘునందన్‌రావు గెలిచి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాడు. ఈ గెలుపుతో రాష్ట్రంలో బీజేపీకి మంచి ఊపు వచ్చింది. దుబ్బాక ఫలితంలో రాజకీయంగా తెలంగాణలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

నక్సలైట్, జర్నలిస్టు నుంచి..

నక్సలైట్‌గా.. జర్నలిస్టు స్థాయి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి. చిట్టాపూర్‌కు చెందిన రామలింగారెడ్డి దుబ్బాకలో ఇంటర్ చదువుకుంటున్న కాలంలోనే విప్లవోద్యమాల బాట పట్టి రాడికల్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడితోపాటు పలు స్థాయిల్లో పనిచేయడంతోపాటు పీపుల్స్‌వార్ కేంద్ర, రాష్ట్ర కమిటీలోని చాలామంది నేతలతో సంబంధాలు నడిపాడు. జర్నలిస్టుగా 20 ఏళ్లు పని చేశారు.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి..

ఎన్నికల ప్రచారంలో తాజాగా దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి జరిగింది. ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఎంపీపై దాడి రాష్ట్ర రాజకీయాల్లోనే ఓ దుమారం లేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎంపీపై పథకం ప్రకారమే దాడి చేయించారంటూ సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ప్రత్యక్షంగా ఆరోపణలు చేస్తున్న విషయం విదితమే. ఈ ఘటన ప్రస్తుత ఎన్నికల సమయంలో జరగడంతో తీవ్ర సంచలనంగా మారింది. ఇవే కాదు రాష్ట్రవ్యాప్తంగా అనేక ఘటనలకు దుబ్బాక నియోజకవర్గం కేంద్రబిందువుగా మారింది.

పీటీజెడ్ కెమెరాలతో నిఘా

- వాహనాలపై ప్రత్యేకంగా ఏర్పాటు
- అభ్యర్థుల ప్రచార తీరు రికార్డు


బ్యాటరీ, జీపీఎస్ సదుపాయం


వాహనంపై ఏర్పాటు చేసిన పీటీజెడ్ కెమెరా

నారాయణఖేడ్: అభ్యర్థుల ఎన్నికల ప్రచారంపై అధికార యంత్రాంగం నిఘా పెరుగుతోంది. ప్రచార తీరు, ప్రవర్తన నియమావళి అమలు, జన సమీకరణ, వాహన శ్రేణి, గొడవలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తమ వాహనాలకు అధునాతన పీటీజెడ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఇవి 360 డిగ్రీల కోణంలో తిరుగుతూ సుమారు 50 మీటర్ల దూరం వరకు నాణ్యతతో వీడియో రికార్డింగ్ చేస్తుంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్, కల్హేర్, పెద్దశంకరంపేట మండలాలు కలుపుతూ ఒక రూట్‌గా విభజించి ఒక వాహనం, కంగ్టి, సిర్గాపూర్ రూట్‌కు మరో వాహనం, మనూరు, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్ మండలాలతో మూడో రూట్‌గా నిర్ణయించి ఒక వాహనం చొప్పున కేటాయించారు. ఇవన్నీ పీటీజెడ్ సీసీ కెమెరా జీపీఎస్ ద్వారా కలెక్టరేట్, రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయానికి అనుసంధానమై ఉంటాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఈ వాహనాల ద్వారా పర్యవేక్షణ చేస్తుంటారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన

- రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- సదాశివపేటలో ఎన్నికల ప్రచారం
- మంగళహారతులతో స్వాగతం పలికిన ప్రజలు


సదాశివపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): పదేళ్ల కిందట నియోజకవర్గ పరిస్థితి ఎమిటి? ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అనేది ప్రజలు ఆలోచించాలని, రూ.కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేశామని, సంక్షేమం, అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సదాశివపేటలోని 2, 3, 4, 15, 16, 17, 18, 19, 20 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల ప్రజలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ, డప్పు చప్పుళ్లతో, టపాసులు కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావడంతో వార్డులు కిక్కిరిసిపోయాయి. రామక్క పాటకు యువకులు, మహిళలు నృత్యం చేస్తూ జోష్ నింపారు. 3వ వార్డులో కౌన్సిలర్ చౌదరి ప్రకాశ్ క్రేన్ సహాయంతో భారీ గజమాలను ప్రచార రథంపై నిలబడిన చింతా ప్రభాకర్‌కు వేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినా, ఐదేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించానన్నారు. రూ.వెయ్యి పెన్షన్ రూ.2 వేలకు పెంచింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. దానిని రూ.5 వేలకు పెంచుతుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కంటి వెలుగు, దళిత బంధు, మిషన్ భగీరథ, 24 గంటలు విద్యుత్ సరఫరా, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, పల్లెలు, పట్టణాల్లో దవాఖానాల ఏర్పాటు, మహిళలకు ఉచిత వైద్యం తదితర పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మార్చి నుంచి రేషన్ కార్డున్న వారందరికీ సన్న బియ్యం పంపిణీ, గిరిజన బంధు, కేసీఆర్ రూ.5 లక్షల బీమా సౌకర్యం, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేల నగదు, ఆసరా పెన్షన్ మొత్తం పెంచుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వదించి మీ ముందుకు పంపించారని నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్లు ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తానన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు, నస్రిన్ బేగం, చౌదరి ప్రకాశ్, ఖుద్దూస్, ఇలియాస్ షరీఫ్, ఆకుల శివకుమార్, ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, సతాని లక్ష్మి, పిచార్యాగడి రేణుక, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్ ఆన్మిశెట్టి మల్లేశం, మల్లేశం, సతాని శ్రీశైలం, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పెద్దాగౌడ్, నాయకులు కాశీగౌడ్, శివకుమార్ పాల్గొన్నారు.

అఖండ మెజార్టీతో బీఆర్‌ఎస్ గెలుపు

కొండాపూర్(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ విజయానికి దోహదం చేస్తాయని బీఆర్‌ఎస్ ఎన్నికల మండల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్కాపూర్‌లో ఆయన మాట్లాడుతూ 25 రోజులుగా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ గ్రామ అధ్యక్షులు కృషి చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఓడినా, ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసిన వ్యక్తి చింతా ప్రభాకర్ అని, ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందజేసాడని కొనియాడారు. ఆయన ఆరోగ్యం సహకరించక పోయినా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేస్తున్నాడన్నారు. గత ఎన్నికల్లో అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి జగ్గారెడ్డి గెలిచాడని, గెలిచిన తరువాత ఏ రోజూ గ్రామాలలో పర్యటించలేదన్నారు. ప్రతీ కార్యకర్త చింతా ప్రభాకర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు రాంచందర్ పాల్గొన్నారు.


16వ వార్డులో మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


సదాశివపేటలో నిర్వహించిన ప్రచారంలో రామక్క పాటకు నృత్యం చేస్తున్న మహిళలు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

ఎన్నికల సిత్రాలు

లంబాడీ నృత్యం.. చేకూరాలి విజయం



నంగునూరు(సిద్దిపేట): కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని జెడ్పీటీసీ ఉమ, మాజీ ఎంపీపీలు శ్రీకాంత్‌రెడ్డి, సారయ్య, మల్లయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, సోమిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం దర్గపల్లి, జేపీ తండా గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి మహిళలు స్వాగతం పలికి నృత్యం చేశారు. కార్యక్రమంలో బాలయ్య, భిక్షపతి నాయక్, జ్యోత్స్న, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తల్లీ.. కారుకు ఓటేయాలి మళ్లీ



సిద్దిపేటజోన్: అమ్మా.. తల్లీ రెండు చేతులు పెట్టి దండం పెడుతున్న.. హరీశ్ రావు సారును మర్చిపోవద్దు.. మళ్లీ భారీ మెజార్టీ ఇవ్వాలని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కారు గాలి వీచే వరకు..



చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని మైలారంలో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా పార్టీ మహిళా విభాగం నాయకురాలు రాజశ్రీ,, ఏఎంసీ చైర్మన్ కొండం వనిత వాహనాలకు టైర్‌లలో గాలి నింపి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

అవ్వా.. ఆశీర్వదించు



నారాయణఖేడ్: సిర్గాపూర్ మండలం బొక్కస్‌గాం, నల్లవాగు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం ప్రచారం చేస్తూ వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

ఇస్త్రీ చేస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ



నర్సాపూర్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా రెడ్డి బుధవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ లాండ్రీ దుకాణం వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కాసేపు ఇస్త్రీ చేసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


సదాశివపేటలో బీఆర్‌ఎస్‌లో చేరిన సంగారెడ్డి మండలం కలాబ్‌గూర్ గ్రామ కాంగ్రెస్ మైనార్టీ యువకులు

బీఆర్‌ఎస్‌లోకి భారీ చేరికలు

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుతోనే కాంగ్రెస్ నుంచి భారీగా పార్టీలో చేరుతున్నారని సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మండలం కలాబ్‌గూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్ అసిఫ్, మాక్బుల్, షౌకత్, రహీం, షఫీ, శంషుద్దీన్, కాజా, యాదుల్, అసిఫ్, ఇస్మాయిల్, మన్సూర్, ఆది, సద్దాపూర్, అంజద్, ఖలీల్, జావీద్, గౌస్, పాష, అరిపొద్దీన్, అమీర్‌ఖాన్, జహంగీర్, కాజాపాష, మొఖిమ్, తస్వీర్, అమీర్ చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, పాండు, గ్రామ యువకులు పాల్గొన్నారు.